కథ

# ప్రయాణంలో ప్రేమాయణం

శ్రీనివాస ట్రావల్స్ ఆఫీసు ముందు నిలబడి ఉన్నారు శ్రీధర్, శిరీష.

''శిరీషా. నేను [ఆ]వరుతో మాట్లాడాను. నిన్ను జాగ్రత్తగా చూసుకొంటానన్నాడు. ఇంద[రూ] పరిచయమయ్యారే సుభద్రగారు.. ఆవిడ కూడా నిన్ను చూసుకొంటానని చెప్పారు'' శ్రీధర్ అన్నాడు.

''థ్యాంక్స్ నాన్నా. నాకోసం చాలా శ్రమపడుతున్నారు''

''నీకోసం చేయడంలో నాకు శ్రమేముం దమ్మా. హేవ్ ఎ నైస్ ట్రిప్. ఇక విజయ విషయం మరచిపో''

''ఎలా మరచిపోమంటారు నాన్నా. అది నా ప్రాణస్నేహితురాలు''

''నిజమేనమ్మా. నీవు బాధపడితే మాత్రం వస్తుందా చెప్పు. ఈ ప్రపంచంతో తనకు ఋణం తీరిపోయింది అంతే. నీవు నాలుగు ఊర్లు తిరిగొస్తే జరిగింది మర్చిపోతావని ఈ టూర్‌కు నిన్ను పంపిస్తున్నాను''

''నాన్నా. మనం వాళ్ళనేమీ చేయలేమా''

''ఏం చేయగలం చెప్పు. వాడు చేసిన పాపం వాడిని ఊరికే వదలదు.''

''నాన్నా. నేను పెళ్ళి చేసుకోను''

''ఛ ఛ. ఎవరికో ఒకరికి అలా జరిగిందని పెళ్ళే వద్దంటే ఎలా? ప్రపంచంలో మంచివాళ్ళే ఉండరనుకోవడం తప్పు''

''కనీసం కొద్దిరోజులపాటు నా పెళ్ళి ప్రయత్నాలు వాయిదా వేయండి నాన్నా''

''అలాగేలే. మరి నేను వస్తాను. రోజుకొకసారైనా సెల్‌లో ఫోన్ చేస్తూండు''

''ఇంకా ఎనిమిదేగా నాన్నా టైము''

''ఆఫీసులో ఇన్‌స్పెక్షన్ ఉందమ్మా. త్వరగా వెళ్ళాలి. హేపీ జర్నీ'' చెయ్యి అందిస్తూ అన్నాడు.

''థాంక్యూ నాన్నా''

తండ్రి కారులో వెళ్ళాక చూసిందతన్ని. తనకు ప్రక్కనే కొద్దిదూరంలో నిల్చొని వున్నాడు. ఎర్రగా, పొడుగ్గా ఉన్నాడు. ప్రక్కనే సూట్‌కేసు, ఎయిర్ బ్యాగ్. అతన్ని చూడగానే మంచి అభిప్రాయం కలిగింది శిరీషకు. అతని వైపు చూస్తూ పలకరింపుగా నవ్వింది.

''హలో. అయామ్ సూర్య'' అన్నాడు అతను నవ్వుతూ.

''ఐయామ్ శిరీష''

''ఎనిమిది గంటలకు బస్సు బయలుదేరుతుందన్నారు. చూస్తే పదిమంది కూడా లేరు'' అన్నాడు.

''ఇండియన్ పంక్చ్యువాలిటీ. అన్నట్టు మీరు తెలుగువారా?'' ఆశ్చర్యంగా అడిగింది.

''అవును. తిరుపతి నుండి వచ్చాను. మీ నాన్నగారితో మాట్లాడుతూ వుంటే కొన్ని తెలుగు పదాలు వినిపించాయి. కాబట్టి మీరూ తెలుగువారే అని తెలిసింది''

''మా నేటివ్ ప్లేస్ నెల్లూరు. నాన్నగారి ఉద్యోగ రీత్యా బెంగుళూరులో ఉన్నాము'' అంది.

ఎనిమిదిన్నరకు అందరూ వచ్చారు. అంతవరకూ సూర్య, శిరీష ఒకరి వివరాలు ఒకరు తెలుసుకుంటూ మాట్లాడుకోసాగారు. తొమ్మిది గంటలకు బస్సు బయలుదేరింది. శిరీష, సూర్య ప్రక్క సీట్లోనే కూర్చుంది. అంత అందమైన అమ్మాయి తన ప్రక్కన కూర్చున్నందుకు ఎంతో సంతోషించాడు సూర్య. కొద్దిగంటల ప్రయాణంలో అందరూ ఒకరికొకరు పరిచయమయ్యారు. రెండురోజుల్లో అందరూ కుటుంబ సభ్యుల్లా కలిసిపోయారు. సూర్య, శిరీష, సుభద్ర ఎక్కడికెళ్ళినా ఒక బ్యాచ్‌గా కలిసే వెళ్ళసాగారు. సుభద్ర బెంగుళూరులో లెక్చరర్‌గా పనిచేస్తున్నా ఆవిడ తెలుగావిడే. భర్త యూనివర్సిటీలో ప్రొఫెసర్. ఏదో కాన్ఫరెన్స్‌కని అమెరికా వెళ్ళారు. ఉన్న ఒక్క కూతురూ పెళ్ళయి అమెరికాలోనే ఉంది. సెలవుల్లో ఏం తోచక యీ టూర్‌కు టికెట్ కొన్నానని వారిద్దరికీ చెప్పింది.

హైదరాబాద్ బిర్లామందిర్‌లో దేవుడి దర్శనమయ్యాక సుభద్ర, శిరీష ఆలయ మెట్లపై కూర్చున్నారు.

''సూర్య ఏడీ?'' సుభద్ర అడిగింది.

''ఇక్కడే ఉన్నారే యింతసేపూ. ప్రసాదం తేవడానికి వెళ్ళారేమో'' అంది శిరీష.

''ఏ బంధుత్వం లేకున్నా ఓ బంధమై కూర్చున్నాడు సూర్య. ఈ కాలం కుర్రాళ్ళు వయసు మళ్ళినవాళ్ళని పట్టించుకోరు సరికదా ఎగతాళిగా నవ్వుకొంటారు. సూర్య కుర్రాడైనా ఎంతో ఓపికగా ప్రతిచోటా నాతోనే వుండి, ఏం కావాలన్నా తెచ్చిస్తూ, మందులు గుర్తుచేస్తూ ఎంతో శ్రద్ధ తీసుకొంటున్నాడు'' అంది సుభద్ర.

''కొంతమంది అంతే. కాలం వాళ్ళపై పెద్దగా ప్రభావం చూపదు. అయినా మంచితనానికి కాలంతో పనేముంది- మనసులతో గాని..''

ఇంతలో సూర్య స్వీట్ ప్యాకెట్‌తో వచ్చి వాళ్ళిద్దరికీ స్వీట్లు పంచాడు.

''ఏమిటి విశేషం?'' సుభద్ర అడిగింది.

''నా పుట్టిన రోజు''

''అరె. మెల్లగా చెప్తారేమిటి. మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే'' శిరీష చెప్పింది.

''నూరేళ్ళు పిల్లాపాపలతో చల్లగా ఉండు నాయనా'' సుభద్ర దీవించింది.

''ముందే చెప్పి ఉంటే నిన్న గిఫ్ట్ కొని ఉండేదాన్నిగా'' అంది శిరీష చిరుకోపంగా.

''మీ విషెస్, అమ్మగారి బ్లెస్సింగ్స్ కంటే గొప్ప గిఫ్ట్లు ఏముంటాయి?''

''నిజమేననుకోండి. అయినా మా గుర్తుగా కొనిచ్చేవాళ్ళం.''

''మిమ్మల్ని మరచిపోతేగా గుర్తుపెట్టుకోవడానికి''

''మీతో మాట్లాడలేం బాబూ. ఇంత బాగా మాట్లాడుతారే. కథలు రాయకూడదూ మీరు''

''రాయలేదని ఎవరన్నారు. మొన్నే హాఫ్ సెంచరీ పూర్తిచేశాను''

''రియల్లీ. ఎందులో వస్తాయి మీ కథలు''

''ఆంధ్రభూమిలో వస్తూ ఉంటాయి.''


''అయితే మీదగ్గర ఓ ఆటోగ్రాఫ్, మీతో ఓ ఫోటో తీసుకోవాలి. మీరు గొప్పవారయిపోతే మాకు దొరకడం కష్టం''

వీళ్ళ మాటలు విని అదే బస్సులో ప్రయాణిస్తున్న తెలుగువారు సుబ్బారావు, అతని భార్య, కూతురు భాగ్యలక్ష్మి వీళ్ళ దగ్గరకు వచ్చారు.

''మీరు ఏ పేరుతో వ్రాస్తూంటారు కథలు'' భాగ్యలక్ష్మి అడిగింది.

''చైతన్య అన్న పేరుతో''

''నేను చదివాను మీ కథలు. నైతిక విలువలపై చాలా బాగా రాస్తారు మీరు'' అభినందిస్తూ అన్నాడు సుబ్బారావు.



''రాయడం
కన్నా ఆచరించడం గొప్ప'' అంది భా  ుక్మి.

''ిజమే'' అంటూ అంగీకరించా  సూర్య. వాళ్ళందరికీ కూడా స్వీట్లు పంచాడు.

వాళ్ళు వెళ్ళాక శిరీష అంది.

''ఆమె అలా మాట్లాడుతూం  ే మీరు మౌనంగా ఉన్నారేమిటి? మీరూ ఏ  నవిధంగా జవాబు చెప్పాల్సింది''

''నేను మంచివాణ్ణి అని చెప్పుక  ందువల్ల నామీద వాళ్ళకు మంచి అభిప్రాయం  వస్తుందంటారా? మంచి అన్నది గుర్తింపబడా  అప్పుడే దానికి విలువ''

''చాలా బాగా చెప్పావు సూరా  అంది సుభద్ర.

సూర్య రచయిత అని తెలిసినప్పటినుండీ అతనంటే గౌరవం పెరిగింది శిరీషకు.

★ ★ ★

ఔరంగాబాదులో బస్సువాళ్లు ఏర్పాటుచేసిన విడిది సుభద్రకు, శిరీషకు నచ్చలేదు.

''సూర్యా! మాకిక్కడ ఏం బాగాలేదు. ఏదైనా మంచి హోటలుందేమో కనుక్కొని ఓ రూము మాకిద్దరికీ తీసివ్వవూ'' అంది సుభద్ర.

అలాగేనంటూ సూర్య వెళ్లి అరగంట తర్వాత వచ్చాడు.

''మంచి హోటల్ కొంచెం దూరంగా వుంది. మీరు భోంచేశారా?''

''లేదు. మీకోసమే చూస్తున్నాం. రండి భోంచేసి వెళదాం'' అంది శిరీష. భోజనాలయ్యాక ముగ్గురూ ఆటోలో హోటల్‌కి చేరుకొన్నారు.

సి.ఎస్. చంద్రశేఖర్

వాళ్లిద్దరికీ గది చూపించి ''రేపు ఉదయం ఆరుకంతా బయలుదేరాలంటున్నారు. మీరు రెడీగా వుంటే బస్సు ఇక్కడికే తీసుకువస్తాను'' అన్నాడు సూర్య.

''ఇంత చలిలో మళ్లీ అంతదూరం వెళతావా? ఈ రాత్రికి ఇక్కడే పడుకోరాదూ'' అంది సుభద్ర- శిరీష వైపు ఏమంటావన్నట్టు చూస్తూ.

''అవును సూర్యగారూ. మీరు మంచంపై పడుకోండి. మేమిద్దరం ఒక బెడ్ క్రింద వేసుకొని పడుకొంటాం. క్రొత్త ఊరు. ఇద్దరం ఆడవాళ్లమే. నాకూ భయం భయంగా వుంది.''

''అయితే ఒక పని చేద్దాం. నేను ఇక్కడే ఒక సింగిల్ రూము తీసుకొంటాను. మీకు ఏ అవసరమొచ్చినా నన్ను పిలవండి.''

''మళ్లీ ఇంకో రూమెందుకు? డబ్బులు

దండగ. శిరీష చెప్పినట్టు నీవు ఆ మ ంచంపై పడుకో. మేము క్రింద పడుకొంటాము.''

సూర్య హోటల్ వాళ్లకు చెప్పి పరుప ఒకటి తెప్పించుకొని క్రింద వేసుకొని పడుక ్నాడు. క్రొత్త స్థలం కనుక ముగ్గురికీ నిద్ర తొందర పట్ట లేదు.

సుభద్ర సూర్యని అడిగింది. ''మీ మ్మా నాన్నా ఏ ఊరిలో వుంటారు?''

''వాళ్లిద్దరూ లేరు. చనిపోయారు.''

''అరెరె. ఎలా?'' శిరీష అడిగింది.

''మా నాన్నగారిని అనారోగ్యం వల్ల స్పిట ల్‌లో చేర్పించాము. పగలూ, రాత్రీ డ ్టీలు వేసుకొని హాస్పిటల్‌లో గడిపాం. వేలకు వే ఖర్చు పెట్టాము. పదిరోజులుండి చనిపోయారు.

''అయ్యో పాపం'' అంది సుభద్ర స ంభూతిగా.

''ఆయన చనిపోయిన రోజు నేను అ భవించిన బాధ వర్ణనాతీతం. ఆయన పోయిన ఫ ఒకటైతే- బ్లడ్ ప్రెషర్, హార్ట్ ప్రాబ్లమ్ వు మా అమ్మకు ఈ విషయం ఎలా చెప్పాలా అన్న మస్య ఒకటి. రాత్రే ఆయన పోయిన విషయం చె రాత్రి నుంచే ఏడవడం మొదలయి మరుసటి జుకు నీరసించిపోతుందని, అందువల్ల ఉదయ చెప్దా మని నిర్ణయించుకొన్నాము. అయితే అ నిద్ర పోతూంటే నాకు ఆపుకోలేకుండా డుపు వచ్చింది. నలభై ఏళ్లు తనతో జీవితం పం కొన్న తన భర్త ఇక లేరు అన్న విషయం తెలి ుండా ప్రశాంతంగా నిద్రపోతోంది. ఆమెను చ స్తున్న కొద్దీ నా దుఃఖం ఇంకా ఎక్కువ కా ంది. ఆమెను నిద్ర లేపి విషయం చెప్పేద్దాం అని ాడా అనిపించింది. ఇంతలో మా బంధువుల రావ డంతో అమ్మకు విషయం తెలిసిపోయిం నా శత్రువుకు కూడా అటువంటి పరిస్థితి రా ాడ దని కోరుకొంటాను'' చెబుతున్న సూర కళ్ల నిండా నీళ్లు. ఏడుపు బలవంతాన ఆపు ం టున్నాడు.

''మరి మీ అమ్మగారు ఎల పోయారు?''

''ఆవిడా అంతే. సడన్‌గా సిక్ అయింది. హాస్పిటల్‌లో చేర్పించాం. వారం రోజులుండి చనిపోయింది. ఇద్దరి మరణం దాదాపు ఒకేలా సంభవించింది.''

''మంచివాళ్లను దేవుడు తొందరగా తీసుకెళ్తాడు. పోనీలే. మంచాన పడి బాధపడకుండా సుఖంగా వెళ్లారు. అలా అనుకొని తృప్తిపడాలి మనం. తప్పదు''

అంది సుభద్ర. చాలా ఆలస్యంగా నిద్రపట్టింది శిరీషకు. ఎప్పుడూ చలాకీగా వుండే సూర్య ఏడ్చేసరికి ఆమెకు చాలా బాధ వేసింది. నిద్ర పట్టేవరకూ అతని గురించే ఆలోచిస్తూండిపోయింది.

ఉదయాన్నే సూర్య లేచి రెడీ అయి శిరీషను నిద్ర లేపాడు. ''నేను బస్సు దగ్గరికి వెళ్తున్నాను. మీరిక లేచి రెడీకండి. బస్సుని ఆరుగంటలకు ఇక్కడికి తీసుకురమ్మంటాను'' అని వెళ్లిపోయాడు. అతనుంటే తాము డ్రెస్ ఛేంజ్ చేసుకోవడానికి ఇబ్బంది అవుతుందని, అందుకే అతను ముందే వెళ్లిపోయాడని అర్థం చేసుకొంది శిరీష. 'సూర్యా. యు ఆర్ ఎ జెంటిల్మన్' మనసులోనే అతన్ని మెచ్చుకుంది.

మరుసటిరోజు షిరిడీలో సాయిబాబా గుడిలో దేవుడి దర్శనమయ్యాక సూర్యని అడిగింది శిరీష. ''దేవుణ్ణి ఏం కోరుకున్నారు?''

''అందరూ సుఖంగా, శాంతిగా వుండాలని. మీరు?''

''మీ మనసును అర్థం చేసుకొని మీకు తల్లిదండ్రులు లేని లోటు తెలియకుండా చూసుకొనే అమ్మాయి మీకు భార్యగా రావాలని కోరుకొన్నాను'' అలా అంటున్నప్పుడు ఆమె కంట్లో నీరు తిరిగింది.

''మీరూ నాలాగా ఇంత సెన్సిటివ్ అయితే ఎలా?'' అంటూ నవ్వాడు.

''మీరు ఎప్పుడూ కంటతడి పెట్టకూడదు. ఇలా ఎప్పుడూ నవ్వుతూ వుండాలి.''

ఆమె అభిమానానికి ముగ్ధుడయ్యాడు సూర్య.

★ ★ ★

ముంబయిలో బీచ్‌లో కూర్చొని వున్న సూర్య దగ్గరకు వచ్చింది శిరీష.

''సుభద్రగారేరి?''



## నిర్మాతగా రాణీముఖర్జీ

**తారలందరూ కొంతకాలం గడిచాక మొనాటనీ ఫీలయి ఫీల్డ్ మారుతుంటారు. ఆ కోవలోనే రాణీ ముఖర్జీ కూడా నిర్మాతగా మారుతోంది. త్వరలోనే ఆరంభం కాబోయే ఆమె సొంత సినిమా తాలూకు స్క్రిప్ట్ వర్క్‌తో ప్రస్తుతం తెగ బిజీగా వుందిట రాణి. మరి హీరోయిన్‌గా సంపాదించిందంతా ఏం చేస్తుందీ?**

-ప్రియ

అని అడిగాడు సూర్య.

''ఆవిడకు అలసటగా వుందని, బస్సులో కూర్చొని వుంటానని చెప్పారు'' అని ''రండి. నీళ్ల దగ్గరకు వెళదాం'' అంది. అలలు ఎగిరెగిరి వచ్చి తన కాళ్లను తాకుతూంటే చిన్నపిల్లలా కేరింతలు కొట్టసాగింది శిరీష. చీర కుచ్చెళ్లు పైకెత్తుకొని నిలబడ్డంతో తెల్లని ఆమె పాదాల రంగు, సున్నితత్వం అతనిలో మధుర భావాలు కలిగించింది. ఈ అందం నా సొంతమయితే అనుకొన్నాడు. మళ్లీ అంతలోనే తను మెడికల్ రిప్రజెంటేటివ్. ఆమె ఇంజనీరింగు చదివి ఎం.బి.ఎ పరీక్ష రాసింది. ఆమె తననెలా కోరుకుంటుంది అనుకొన్నాడు.

''సూర్యా. అలలు మరీ పెద్దవిగా వస్తున్నాయి. నాకు భయమేస్తోంది. నన్ను పట్టుకోండి'' అంటూ కుడిచేయి చాపింది. తన ఆలోచనలకు జవాబు దొరికినట్లు ఫీలయ్యాడు. ఆమె చేతిని అపురూపంగా అందుకొన్నాడు. మెత్తటి చేయి తన చేతిలో ఇమిడి వుంటే ఎంతో ఎగ్జయిటింగ్‌గా

వుంది అతనికి. క్రొత్త ప్రదేశంలో అంతకు ముందు పరిచయం లేని ఓ అందమైన అమ్మాయి తన చేతిని ఆసరాగా పట్టుకొని ఎంజాయ్ చేయడం అతనికి మధురమైన అనుభూతిని ఇచ్చింది.

తర్వాత ఇద్దరూ ఇసుకలో కూర్చున్నారు.

''ఇంటికి వెళ్లగానే మా నాన్నగారికి థాంక్స్ చెప్పాలి. ఆయనే బలవంతంగా ఈ టూర్‌కు పంపించారు. లేకుండా మీతో పరిచయం అయ్యేది కాదు.'' ''మీరు ఒంటరిగా ఎందుకు రావాల్సి వచ్చింది. మీ అమ్మానాన్నలు కూడా వచ్చి వుండొచ్చు కదా.''

''వాళ్లకు లీవు దొరకలేదు. నేను రావడానికి ఒక కారణం వుంది. నెలరోజుల క్రితం నా ప్రాణ స్నేహితురాలు విజయ ఆత్మహత్య చేసుకొంది. ప్రేమలో పడటం, ఇంట్లో ఒప్పుకోలేదని ఇల్లు విడిచి వెళ్లి అతన్నే రిజిస్టర్ మ్యారేజ్ చేసుకోవడం, పురం వెళ్లాక ఆతను రోజూ ఆమెను వేధించడం, అది భరించలేక, అటు పుట్టింటికి వెళ్లడానికి ముఖం చెల్లక ఆత్మహత్య చేసుకోవడం అన్నీ సినిమా కథలా ఓ సంవత్సరంలో జరిగిపోయాయి. అతని గురించి ముందే తెలిసి కూడా పిచ్చిగా అతన్ని కోరి వరించింది.''

''ఎంతో తెలివితేటలున్న అమ్మాయిలు కూడా ఈ ప్రేమలో పడి ఎందుకు జీవితం నాశనం చేసుకొంటారో నాకర్థంకాదు.''

''అంటే ప్రేమించడం తప్పంటారా?''

''ప్రేమించడం తప్పు కాదు. ముందు వెనుకలు ఆలోచించకుండా ప్రేమలో కూరుకుపోవడం తప్పు.''

''అన్నీ ఆలోచించి ప్రేమిస్తే అది తప్పెలా అవుతుంది?''

''ఏమీ ఆలోచించకుండా ప్రేమిస్తే నా స్నేహితురాలి విషయంలోలా జీవితమే నాశనం అవుతుంది. జీవితం కంటే ప్రేమ గొప్పది కాదుకదా. పైగా మనం మనకోసమే జీవించకూడదు. మన ఆత్మీయుల కోసం, తల్లిదండ్రుల కోసం కూడా బ్రతకాలి. వారికి మనశ్శాంతినివ్వాలి. ప్రేమను పంచాలి. బాధ్యతలు తీసుకోవాలి.''

''మీరు చెప్పింది కరక్టేనని ఒప్పుకొంటాను. కాని అతను మంచివాడా కాదా అని ఎలా తెలుసుకోవడం?''

''అతడు ఇంట్లో ఎలా బిహేవ్ చేస్తాడో తెలుసుకుంటే చాలు. కన్నతల్లికి ఓ కుళాయి నుండి నాలుగు బిందెల మంచి నీళ్లు తెచ్చివ్వలేనివాడు ప్రియురాలి కోసం ఏమైనా చేస్తాడనడం అబ్సర్డ్'' ఆవేశంగా అన్నాడు సూర్య.

''మీరు మీ అమ్మగారికి సహాయం చేశారా?''

ఆమె వైపు వింతగా చూస్తూ ''సహాయం చేశానని చెప్తే మీరు నమ్మరు. నిరూపించడానికి మా అమ్మ లేదు'' అన్నాడు.

''నేను అడిగింది మీరు సహాయం చేశారా లేదా అని కన్ఫర్మ్ చేసుకోవడానికి కాదు. నేను మిమ్మల్ని ప్రేమించవచ్చో ప్రేమించకూడదో తెలుసుకోవడానికి.'' ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాడు.

''అవును సూర్యా. ఐ లవ్ యు'' అంది నవ్వుతూ.

''నేను వారం రోజులుగా చెప్పడానికి సందేహిస్తున్న మాట అది. భయంతో కాదు- మీ చదువుకు, అంతస్థుకు నేను తగనని సంశయం వల్ల'' సూర్య అన్నాడు.

''అవన్నీ మన ప్రేమకు అడ్డు రావు. చెప్పు సూర్యా. డూ యు లవ్ మి.''

''యస్. ఐ లవ్ యు వెరీమచ్.''

''థాంక్యూ'' అతని చేతిని నొక్కి వదిలేస్తూ అంది. ఇంతలో బస్సు బయలుదేరే టైం అవడంతో ఇద్దరూ లేచి బస్సు వైపు అడుగులు వేయసాగారు.

ఆరోజు రాత్రి తను సూర్యను ప్రేమిస్తున్న విషయం సుభద్రతో చెప్పింది శిరీష.

''నిజమా?'' ఆశ్చర్యం, ఆనందం మిళితమైన స్వరంతో అంది సుభద్ర.

''అవునమ్మా. నాకు ఇంట్లో పెళ్లి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోయిన నెల నా స్నేహితురాలు భర్త వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకొంది. అప్పట్నుంచీ పెళ్లంటేనే భయం పట్టుకొంది నాకు. అయితే ఆ షిరిడీ సాయి దయవల్ల సూర్య పరిచయమయ్యాడు. అతని సంస్కారం, పెద్దలంటే గౌరవం, ఎదుటి మనిషిని అర్థం చేసుకొనే మనసు, సెన్సిటివ్‌నెస్ నాకెంతో నచ్చాయి. అందుకే అతన్ని పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకొన్నాను. ఇది వయసు ఆకర్షణతో తీసుకొన్న నిర్ణయం కాదు. మనసుతో ఆలోచించి తీసుకొన్న నిర్ణయం.''

సుభద్ర ఎంతో సంతోషపడింది శిరీష మాటలకు. ''చాలా మంచి నిర్ణయం తీసుకొన్నావు శిరీషా. మీ ఇద్దరితో తిరుగుతూంటే కొడుకులు లేని నాకు కొడుకూ, కోడలితో తిరుగుతున్నట్లే అనిపించసాగింది. నేను బయటకు చెప్పలేదు కాని మీ ఇద్దరూ ఒకటైతే బాగుంటుందని ఎన్నోసార్లు అనుకొన్నాను. సూర్య నిజంగా బంగారం. నీవు చాలా అదృష్టవంతురాలివి. అన్నట్లు సూర్య అభిప్రాయం కనుక్కొన్నావా?''

''కనుక్కొన్నాను. ఆయనకు 'నో' అనే అలవాటే లేదుగా. యస్ అనే అన్నారు.''

''దొందూ దొందే అన్నమాట'' అంది తృప్తిగా నవ్వుతూ.

మరుసటి రోజు ఉదయం బెంగుళూరుకు ఫోన్ చేసింది సుభద్ర.

''హలో. శ్రీధర్ హియర్''

''శ్రీధర్. నేను సుభద్రను. నీ ప్లాను సక్సెస్. మీ అమ్మాయి, మీ స్నేహితుని కొడుకు ప్రేమలో పడ్డారు.''

''థాంక్యూ వెరీమచ్. క్లాస్‌మేట్‌వే అయినా చెల్లెలిలా సహాయం చేశావు.''

''నేనేం చేయలేదు. వాళ్లే ఒకరినొకరు ఇష్టపడ్డారు. సూర్య చాలా మంచివాడు శ్రీధర్. నీవు చాలా అదృష్టవంతుడివి.''

''నాకు తెలుసు సుభద్రా. పెళ్లంటేనే భయపడుతూంది శిరీష. మాకూ అంతో ఇంతో భయంగానే వుంది. తెలిసిన కుర్రాడిని చూస్తే మంచిదనుకొన్నాము. అయితే సూర్య మంచివాడని మేము చెబితే నమ్మదు. అందుకే అతని మేనమామ ద్వారా అతనికి టికెట్ బుక్ చేయించాను. నీవూ నా ప్లాన్‌కి సహకరిస్తావని శిరీషతోపాటు నీకూ టికెట్ బుక్ చేయించాను. నేను బెంగుళూరు వచ్చి ఆరునెలలయినా నీకు శిరీషను ముందే పరిచయం చేయకపోవడం మంచిదే అయింది.''

''సూర్యకు శిరీష విషయం ముందే తెలుసా?''

''తెలియదు. ముందే చెప్తే భవిష్యత్తులో శిరీషకు తెలిస్తే సూర్య మంచివాడుగా నటించాడనుకొంటుంది. అందుకే అతనికీ చెప్పలేదు.''

''మంచి పని చేశావు. ఇంతకూ పార్టీ ఎప్పుడు ఇస్తావు?''

''మీ ఆయన అమెరికా నుంచి రానీ. మీ ఇద్దరినీ ఊటీకి హనీమూన్ ట్రిప్ పంపిస్తాను.''

అతని జోక్‌కి నవ్వి ''సరే వుంటాను'' అని బిల్లు చెల్లించి దూరంగా తనకోసమే చూస్తున్న సూర్య, శిరీషల వైపు నడవసాగింది సుభద్ర.

